ఆదివారం, తెలంగాణ
10 ఆగస్టు 2025

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం



# స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, ఆగస్టు 09(నినాదం):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ గారి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ముంబై సమావేశాల ప్రసంగించిన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం ఈ సందర్భంగా స్వతంత్ర భారత కోసం ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడటానికి క్విట్ ఇండియా ఉద్యమం ముఖ్య పాత్ర పోషించింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.స్వతంత్ర భారత కోసం, బ్రిటిష్ పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం దీనిని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారు. క్రిప్స్ మిషన్ విఫలమైంది, 1942 ఆగస్టు 08 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో, గాంధీ చావో బ్రతుకో (డూ ఆర్ డై) కి పిలుపునిచ్చారు.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశ నుంచి క్రమబద్ధమైన బ్రిటిష్ ఉపసంహరణ కోరుతూ భారీ నిరసనలు ప్రారంభించింది. యుద్ధంలో మునిగి ఉన్నప్పటికీ దీనిపై చర్యలు తీసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగానే ఉంది గాంధీ ప్రసంగించిన గంటలోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్ని విచారణనేది లేకుండా జైల్లో వేసింది.. ఇలాంటి అనేక ఉద్యమాలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మహాత్మా గాంధీ ని అనుసరించుకు దేశ మొత్తం క్విట్ ఇండియా ఉద్యమాన్ని డూ ఆర్ డై అనే నినాదంతో ప్రారంభించి దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఉద్యమాల ఎందరో ఉద్యమ వీరులు అసువులు బాసారు ఆనాటి ఉద్యమ పట్టిమను ప్రశంసిస్తూ ఈనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం మనం ఈనాడు స్వతంత్ర భారతంలో జీవించటం ఆనాటి ఉద్యమం పటిమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కమతం రామకృష్ణ, వాసీం, జాకీర్ హుస్సేన్, జాని మియా,పర్వత శ్రీనివాస్, కాళంగి కనకరాజు, గడ్డం వెంకటయ్య,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాశిని శ్రీనివాస్ ,కొలికపొంగు రమేష్, రమణ, చల్లా ప్రతిభారెడ్డి,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, అన్నపూర్ణ, సుకన్య, రమాదేవి, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, ఆగస్టు 9(నినాదం):** మండలం పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ పోరాటయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా జీవన శైలిని ఆదివాసులు సొంతం చేసుకున్నారని, వారు ప్రకృతికి అత్యంత దగ్గరగా ఉంటారని అందుకే వారిని ప్రకృతి బిడ్డలుగా పిలుస్తారన్నారు. ఆదివాసీల జీవనం చాలా నిరాడంబరంగా ఉంటుందని వారు తమ సంస్కృతిని, సంప్రదాయాలను తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో కూడా వారు తమ మూలాలను కాపాడుతూ, ప్రత్యేక గుర్తింపును కోల్పోకుండా నిలబెట్టుకుంటున్నారని, వారి సంగీతం నృత్యాలు, కళలు భాషలు ప్రపంచానికి చాలా విలువైనవి కొనియాడారు. ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసుల సంస్కృతిని వారి హక్కులను గౌరవించాలని వారి అస్థిత్వానికి ప్రతి ఒక్కరు మద్దత్తు ఇవ్వాలని, వారి యొక్క సహజమైన జీవన విధానాన్ని వారి జ్ఞానాన్ని అర్థం చేసుకుని వారి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి బిడ్డలైన గిరిపుత్రులకు హృదయపూర్వక ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మొగిలి వెంకటేశ్వరరావు, నారం లక్ష్మయ్య, సోయం శ్రీను, సిద్దిని శ్రీనివాస్, గణపా రాము, కుర్రంరాజారావు, పూచి నాగార్జున, బొగ్గం యెహోషువ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న సత్యం, బాల శ్రీధర్, దొడ్డ భాస్కరరావు, వాడపల్లి రామారావు, భూ బత్తుల శివ నాగరాజు, పాల్గొన్నారు.

## అన్నం పౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి సంబరాలు




**ఖమ్మం, ఆగస్టు 09(నినాదం ):** ఖమ్మం నగరం అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శరణాలయంలో ఉన్నటువంటి 147 మంది గుర్తు తెలియని మతిస్థిమితం లేని వారికి కాళ్లు లేని వారికి మాటలు రాని వారికి అనేకరకాల ఏ దిక్కులేని దివ్యాంగులకు ఆశ్రమంలో ఉన్నటువంటి మహిళలే అక్క చెల్లెలుగా అన్నదమ్ములకు రాఖీలు కట్టినట్టుగా సాంప్రదాయ బద్ధంగా బొట్టు రాఖి స్వీట్ తినిపించడంతో ఆ దిక్కులేని దివ్యాంగుల నోములో ఆనంద భాష్పాలు వచ్చినయ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ డాక్టర్లైన బొలికొండ శ్రీనివాసరావు, వారి సతీమణి డాక్టర్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా విచ్చేసి దిక్కులేని దివ్యాంగులకు రాఖీలు కట్టి వారి ప్రేమా అభిమానాన్ని రక్త బంధం కన్నా పేగు బంధం కన్నా నిజమైన తోబుట్టువుల బంధం కన్నా దిక్కులేని వారికి సేవ చేస్తే ఆ దేవుడికి సేవ చేసినట్టుగాని మాట్లాడుతూ సమాజమంతా ఇలాంటి వారికి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దొంగల కోటయ్య మృతికి సిపిఎం నేతల నివాళి



**ఖమ్మం ప్రతినిధి : నినాదం:** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ దొంగల కోటయ్య శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. వారి పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి, పూలదండలు వేసి సిపిఎం నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, బొంతు రాంబాబు, ఖమ్మం నియోజకవర్గ బాధ్యులు జబ్బర్ మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, భూక్యా శ్రీను, సుదర్శన్, బత్తిని ఉపేందర్, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ దొంగల కోటయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా బావాలకి ఆకర్షితులై నాటునుండి చనిపోయే వరకు ఎర్రజెండాను వదలకుండా నిలిచాడని అన్నారు. టేకులపల్లి ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన కామ్రేడ్ కోటయ్య మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. కామ్రేడ్ కోటయ్య కుటుంబం యావత్తు పార్టీలో పనిచేస్తున్నారు అన్నారు. కోటయ్య కుమారుడు దొంగల తిరుపతరావు సిపిఎం ఖానాపురం హవేలీ మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం




**గుండాల, ఆగస్టు 9 (నినాదం):** మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూనెం రమణ బాబు అధ్యక్షతన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆదివాసీలు గుండాల గ్రామపంచాయతీ నుండి డప్పు చప్పులతో భారీ ర్యాలీగా ప్రదర్శన చేసి, కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కొమరం భీమ్ విగ్రహం వద్ద జరిగిన సభలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య, ఏఐటీఎఫ్ జాతీయ అధ్యక్షులు ముక్తి సత్యం, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్ లైన్ మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య గుండాల సీఐ ఎల్. రవీందర్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం శ్రీనివాస్, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొని, మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతతోనే హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాల అమలు సాధ్యమని, ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ప్రపంచంలో ఆదివాసీలపై ఏదో ఒక మూలన ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండించాలంటే ఆదివాసిలంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వసంత్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు గోవింద నర్సింహారావు, వజ్జ ఎర్రయ్య, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పూనెం లక్ష్మయ్య, జబ్బ సుదర్శన్, గొగ్గెల సుధాకర్, పెండకట్ల మహేందర్,దబ్బ శోభన్ బాబు, పాండ్ల నగేష్, చేబోతు రాజు, దబ్బ గిరిబాబు, దేవిరెడ్డి వీర కుమార్, చేబోతు రమేష్, ఆదివాసీ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఆదివాసీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్న-చెల్లెళ్ళ అనుబంధం రాఖీతో బలపడే బంధం



**మహేశ్వరం ఆగస్టు 9( నినాదం):** ప్రేమ, పరిరక్షణ, నమ్మకం కలిసిన ఆత్మీయ పండుగ అని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ స్పష్టం చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జీవితంలో కొన్ని బంధాలు మాటల్లో చెప్పలేనివి.. రక్త సంబంధమో, ఆత్మీయతయో ఏదైనా కావొచ్చు, అన్న-చెల్లెళ్ళ బంధం మాత్రం చాలా ప్రత్యేకం. రాఖీ పండుగ ఆ బంధానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజున, చెల్లెలు తన అన్నకు రాఖీ కట్టి, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటుంది. అన్న తన చెల్లెమ్మకు జీవితాంతం రక్షణగా ఉంటానని మాట ఇస్తాడు. ఈ పండుగ కేవలం ఓ దారమో, బంధమో కాదు.. చిన్నప్పుడు ఒకరికి ఒకరు చేసిన ఆటలు, తగువులు, చిన్న చిన్న కానుకలు, కన్నీరు-నవ్వుల జ్ఞాపకాలు అన్నీ కలిసిన అనుబంధానికి ఇది సంకేతం. కొందరి బంధం రక్త సంబంధం కాకపోయినా, అనుభవాలే ఆ బంధాన్ని గట్టి చేస్తాయి. నేటి వేగవంతమైన జీవనంలో, రాఖీ పండుగ అన్న-చెల్లెళ్ళను మళ్లీ దగ్గర చేస్తుంది. పండుగ సందర్భంగా ఇంటికి చేరిన అన్నలు, చెల్లెళ్ళు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటారు. రాఖీతో పాటు కానుకలు, స్వీట్లు ఇచ్చిపుచ్చుకోవడం ఆనందాన్ని రెట్టింపు చేస్తుంది. రాఖీ పండుగ మనకు చెబుతున్న సందేశం ఒక్కటే – బంధాలు కేవలం రక్త సంబంధాలు కాదు, అవి మనసు, మమకారం, పరిరక్షణతో బలపడతాయి.

## సిపిఎం నాయకుడు కోటయ్య భౌతికఖాయానికి నివాళులర్పించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం, ఆగస్టు 09(నినాదం):** సిపిఎం నాయకుడు దొంగల కోటయ్య భౌతిక్కని కి నివాళులర్పించి కుటుంబ సభ్యులును పరమాసించారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 12 వ డివిజన్ లోని వరదయ్య నగర్ వాస్తవ్యులు దొంగల కోటయ్య మరణ వార్త తెలుసుకొని వారి భౌతిక ఖాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్ తెలిపారు. వీరు వెంట స్థానిక నాయకులు మిక్కిలినేని నరేంద్ర, ఫరీద్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

- దేశ భవిషత్ మార్చే శక్తి యువతకే ఉంది
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్
- ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం):** జమ్మికుంటలో జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించిన జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ను మార్చే శక్తి ఒక యువత కే ఉందని అందుకే యువత రాజకీయాలకు రావాలనియువత కొత్త ఆలోచనలతో, ఆవిష్కరణలతో ముందుకు సాగాలని శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు.మన దేశంలోనే యువత నాయకత్వం వహిస్తున్న, అత్యంత బలమైన ఆర్గనైజేషన్ గా యువజన కాంగ్రెస్ ముందు వరుసలో ఉందనీ, యూత్ కాంగ్రెస్ ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా, సబ్బండ వర్గాల యువత దేశం నలుమూలల నుండి కోట్లాదిగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ లో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి, యువజన కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషించిందనీ కొనియాడారు. యువజన కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని యువత తోనే ఏదైనా సాధ్యమవుతుందని ,ఈ దేశ దశ దిశను మార్చేది యువతే అనే గట్టి సంకల్పంతో యువతలో ఉత్సాహాన్ని నింపుతూ, యువతలో మరింత రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడం కోసం రాహుల్ గాంధీ ఏనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో దేశ ప్రజలందరి ఆశీర్వాదాలతో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, పర్లపెల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ పింగిలి రాకేష్, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండలం ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి వెంకటేష్, యువజన నాయకులు పాతకాల ప్రవీణ్, సురేష్, జావిద్, సతీష్, బషీర్, వెంకటేష్, అశోక్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 09(నినాదం):** యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిదని అన్నారు.పార్టీ ఇచ్చిన పిలుపునైనా యూత్ కాంగ్రెస్ తప్పకుండా పాటిస్తుందని పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారు చాలామంది ఎమ్మెల్యేలు,ఎంపీలు, మంత్రులయ్యారని గుర్తు చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మండల అధ్యక్షుడు జడల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రావణ్, ఓదెల,జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్,దేవేందర్, నాయకులు రాకేష్,అయూబ్, నాంసాని శ్రీనివాస్,తూముల మహేష్, పవన్ కుమార్,శ్రీనివాస్,తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు




**మహేశ్వరం ఆగస్టు 9 (నినాదం) :** రాఖీ పౌర్ణమి అనేది అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. దీనినే రక్షా బంధన్ అని గిరిజన నాయకుడు మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పండుగ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకుంటారు. రాఖీ పౌర్ణమి చరిత్ర మరియు ప్రాముఖ్యత రాఖీ పండుగ వెనుక అనేక పురాణ కథలు మరియు చారిత్రక సంఘటనలు ఉన్నాయి. వీటిలో కొన్ని ఇంద్రుడు మరియు శచీదేవి: పురాణాల ప్రకారం, ఒకసారి రాక్షసులతో యుద్ధంలో ఇంద్రుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. అప్పుడు అతని భార్య శచీదేవి తన భర్తకు విజయం చేకూరాలని కోరుకుంటూ ఒక పవిత్రమైన దారాన్ని మంత్రించి ఇంద్రుని మణికట్టుకు కట్టింది. దాని వల్ల ఇంద్రుడు యుద్ధంలో విజయం సాధించాడు. ఇది రాఖీ కట్టే సంప్రదాయానికి ఒక ముఖ్యమైన మూలంగా చెబుతారు. మహాబలి మరియు లక్ష్మీదేవి: విష్ణుమూర్తి వామనావతారంలో బలి చక్రవర్తిని పాతాళ లోకానికి పంపినప్పుడు, బలి కోరిక మేరకు ఆయన అక్కడే ఉండిపోతాడు. లక్ష్మీదేవి తన భర్తను వైకుంఠానికి తిరిగి తీసుకురావడానికి, బలి చక్రవర్తికి రక్షా బంధనం కట్టి, తనను సోదరిగా భావించమని కోరింది. బలి సంతోషించి, ఆమె కోరిక మేరకు విష్ణుమూర్తిని వైకుంఠానికి తిరిగి వెళ్ళడానికి అనుమతి ఇచ్చాడు. ద్రౌపది మరియు శ్రీకృష్ణుడు మహాభారతంలో శిశు పాలుడిని సంహరించడానికి శ్రీకృష్ణుడు తన చక్రాయుధాన్ని ఉపయోగించినప్పుడు, ఆయన చేతికి గాయమై రక్తం కారుతుంది. అప్పుడు ద్రౌపది తన చీర కొంగును చింపి కృష్ణుడి చేతికి కట్టింది. ఆ గాయాన్ని మాన్పిన ద్రౌపదికి రక్షణ కల్పిస్తానని శ్రీకృష్ణుడు వాగ్దానం చేశాడు. ఈ సంఘటన కూడా రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

**రాఖీ పౌర్ణమి ఎలా జరుపుకుంటారు.**

ఈ పండుగ రోజున సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి, బొట్టు పెట్టి, అతడి దీర్ఘాయువు, సుఖ సంతోషాలను కోరుకుంటుంది. సోదరుడు తన సోదరికి రక్షణగా ఉంటానని మాట ఇస్తాడు. బహుమతులు ఇచ్చి పుచ్చుకోవడం కూడా ఈ పండుగలో ఒక భాగం. రాఖీ అంటే కేవలం రక్త సంబంధీకులకే కాదు, ఆత్మీయుల మధ్య బంధాన్ని కూడా పటిష్టం చేసే పండుగ. ఈ రోజున సోదరులకు రాఖీ కట్టేటప్పుడు ఈ శ్లోకాన్ని పఠించడం ఆనవాయితీ:

"యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బధ్నామి రక్షే మాచల మాచల"పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అక్కలు చెల్లెలు కుటుంబ సభ్యులు మిత్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన సంక్షేమానికి చర్యలు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం):** ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రక్షబంధన్



**సుల్తానాబాద్, ఆగస్టు 09(నినాదం):** రాఖీ పౌర్ణమి సందర్భంగా బీజేపీ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మతానికి అతీతంగా హిందూ,ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో పా ల్గొని భారతీయ జనతా పార్టీ జిల్లా శ్రేణులకు రా ఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,పల్లె సదానందం, చౌదరి మహేందర్, జంగా చక్రధర్ రెడ్డి, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, మౌ టం నర్సింగ్,అక్కపెల్లి క్రాంతికుమార్, శ్రీనివాస్ గౌ డ్, కామ మహేందర్, రేవెల్లి సందీప్, భూషణ వేణి మనోహర్,గుర్రాల హరీష్ ,దాసరి శ్రీకాంత్, వెంకట కృష్ణ ,పెరిక సతీష్,హిందూ,ముస్లిం మహిళలు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 10 ఆగస్టు 2025


## టీజేఏ మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా

### నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లుకాస్ నియామకం

### నియామక పత్రాలు అందజేసిన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా కమిటీ



**హుజూర్ నగర్ ఆగస్టు 9 ( నినాదం ):** తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ)రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా శనివారం పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లూకాస్ లను నియమిస్తూ టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ పాలకీడు, నేరేడుచర్ల మండలాలలో టీజేఏ జర్నలిస్ట్ యూనియన్ ను బలోపేతం కోసం త్వరితగతిన మండల కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల హక్కుల సాధన సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. అనంతరం టి.జే.ఏ పాలకీడు మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా,నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పాశం లూకాస్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో టీజేఏ పాలకీడు, నేరేడుచర్ల మండల అధ్యక్షులుగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీకి, అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పుల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్,టీ జే ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ యం ఆర్ ఘోరీ ల కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ పాల్గొన్నారు.


# ఆర్టీసీ నిర్వహణ నిమిత్తమే చార్జీల పెంపు

### పండుగ తర్వాత చార్జీలు యథాతథం : ఆర్టీసీ యాజమాన్యం



**హైదరాబాద్,ఆగస్టు9( నినాదం ):** రాఖీ పండుగకు చార్జీలు పెంచడంపై ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్టీసీ నిర్వహన కారణంగా కొంత చార్జీలు పెంచినట్టు తెలిపింది. పండుగ తరువాత రేట్లు యథాయథంగా ఉంటాయని వెల్లడించింది. ఈ నెల 11 వరకు స్పెషల్ బస్సుల్లో చార్జీలు పెంచినట్లు వెల్లడించింది. ఆ తర్వాత చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామనీ, ప్రయాణికులు లేకున్నా బస్సులను వెంటనే తిరిగి తీసుకురావాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచామని వెల్లడించింది. 'సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాలకు ప్రతికైనా రాఖీ పౌర్ణమి పర్వదిన సందర్భంగా ప్రయాణికులకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం రాఖీ పండుగకు నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే రూ. 1.50 వరకు టికెట్ ధరలను సవరించింది. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. ఈ నెల 11వ తేదీ వరకు నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరితగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీవో ప్రకారం స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరలను రాఖీ పండుగ సందర్భంగా సంస్థ సవరించింది. రాఖీ పౌర్ణమికి ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సూచిస్తోంది. ఆర్టీసీ సిబ్బంది ఎంతో అనుభవజ్ఞులని, సొంతూళ్లకు వెళ్లే వారు తమ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతూ.. అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.' అని తెలిపింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో రాఖీ పండుగ ప్రయాణికుల రద్దీ నెలకొంది. సికింద్రాబాద్ జేబీఎస్, ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్ బస్టాండ్లలో బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు.

## బహుశా రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటా : మల్లారెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు9(నినాదం):** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూ డేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అను కుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## గోవాలో తెలుగు జంటపై దాడి

**హైదరాబాద్,ఆగస్టు9(నినాదం):** గోవాలో మరో దారుణం చోటుచేసుకుంది.. గోవా విహార యాత్రలో ఉన్న హైదరాబాద్‌కు చెందిన ఓ జంటపై పనాజీ బస్‌స్టాండ్ వద్ద దాడి జరిగింది. బైక్ అద్దె విషయంలో జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. వరుసగా సెలవులు రావడంతో.. హైదరాబాద్ కు చెందిన ఈ జంట గోవాలో గడిపేందుకు వెళ్లారు. అక్కడ ప్రయాణానికి బైక్ అద్దెకు తీసుకున్నారు. ఒప్పందం ప్రకారం.. బైక్‌ను సమయానికి తిరిగి అప్పగించినప్పటికీ.. బైక్ అద్దెకు ఇచ్చినవాళ్లు అదనంగా రూ. 200 చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఎందుకు చెల్లించాలంటూ వారు.. బైక్ అద్దెకు ఇచ్చిన వారిని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇరువురు మధ్య వాగ్వాదం తలెత్తింది.. ఈ క్రమంలో పనాజీ బస్‌స్టాండ్ సమీపంలో ఉన్న కొంతమంది బైక్ అద్దెకు ఇచ్చే వ్యక్తులు గుంపుగా వచ్చి జంటపై దాడికి పాల్పడ్డారు. దాడిలో హైదరాబాద్ వ్యక్తి తలకు గాయాలపాలయ్యారు. గర్భిణి అయిన మహిళకు ముఖం తీవ్రంగా ఉబ్బిపోయింది. గాయాలైన జంటను వెంటనే గోవా మెడికల్ కాలేజ్‌కి తరలించారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి ఘటనలు గోవాలో పర్యాటకుల భద్రతపై ప్రశ్నలు రేపుతున్నాయి. పోలీసులు పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కూడా గోవాలో జరిగిన గొడవలో ఏపీకి చెందిన ఓ యువకుడు మరణించిన విషయం తెలి సిందే.. ఇలాంటి ఘటనల నేపథ్యంలో గోవాకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండటం మంచిదని పోలీ సులు చెబుతున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం



**నేరేడుచర్ల ఆగస్టు 09(నినాదం):** స్థానిక నేరేడుచర్ల పట్టణంలో నిర్మించినటువంటి శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవాన్ని శనివారం రోజు నిర్వహించినారు. ఈ సందర్భంగా స్వామివారికి హోమాలు,అభిషేకాలు జరిపించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి దంపతులు,కొనతం చిన్న వెంకటరెడ్డి,నాగండ్ల శ్రీధర్,కొనతం చిన్న సీతారాం రెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్,కొనతం సత్యనారాయన రెడ్డి,కట్ట గణేష్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మన్నెం దుర్గారావు,యారవ సురేష్,వెంకట రమణా రెడ్డి,దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ,పేరబోయిన వీరయ్య,లక్ష్మారెడ్డి,చిన్న పల్లి శ్రీనివాస్,చిట్యాల శ్రీనివాస్ ,పొనుగోటి జంగయ్య,పోనుగోటి శ్రీనివాసరావు,సప్పిడి నాగిరెడ్డి,ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి,కసిరెడ్డి రాంరెడ్డి,ఖమ్మం సీతారాం రెడ్డి,కనకా రెడ్డి,వీరారెడ్డి,షావయ్య,శివశరణ్ రెడ్డి,రాం బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మల్హర్ ఆగస్టు 09(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం కొయ్యూరు నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ జాతినేనని, ఇందుకు పలిమెల మండల వాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మల్హర్ మండలం కొయ్యూర్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలి లోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకుసాగలేదన్నారు. కొమురం భీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. మల్హర్ మండలం చూస్తే ఇక్కడ ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కానీ ఇక్కడ మనం కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్ధంతి, జయంతి లతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. కొమురంభీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్ఫూర్తిని చాటాలన్నారు. అయితే చదివస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. కొయ్యూర్‌లో కొమురంభీం విగ్రహావిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన ధైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## గద్దర్ అవార్డు అందుకున్న గూడూరు వాసి కలం సురేందర్



**కమలాపూర్ ఆగస్టు 9 (నినాదం)** కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన కలం(బూడిద) సురేందర్ గద్దర్ అవార్డు అందుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రతినిధి గద్దర్ ప్రియ శిష్యుడు, శనిగరం బాబ్జీ ఆధ్వర్యంలో హుజురాబాద్ లో గద్దర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా, తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో కీలక పాత్ర పోషించిన కళాకారుడు, బూడిద సురేందర్ కు గద్దర్ అవార్డును తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్, గద్దర్ కూతురు వెన్నెల చేతుల మీదుగా అందజేశారు. గద్దర్ అవార్డు అందుకున్న కలం సురేందర్ ను, హనుమకొండ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు, కమలాపూర్ ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ సభ్యులు,పలువురు మిత్రులు,తదితరులు అభినందించారు.

## చిన్నారులతో రాఖీ కట్టించి హెల్మెట్లు కానుక ఇచ్చిన రాపోలు నవీన్



**నేరేడుచర్ల ఆగస్టు 09(నినాదం):** స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ నందు శనివారం రాఖీ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ చిన్నారుల తో వాహన దారులకు రాఖి కట్టి చేతికి గులాబీ అందించి వారికి గిఫ్ట్ గా హెల్మెట్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తల మరియు హృదయానికి బహుమతి రాఖీ అని భారతదేశంలో ప్రతిరోజూ 400 మందికి పైగా రైడర్లు రోడ్లపై మరణిస్తున్నారని,రోడ్డు భద్రతను ప్రోత్సహించడానికి రాఖీ సంప్రదాయాన్ని తిరిగి వ్రాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు నాలుగు వందల మంది ద్విచక్ర వాహన దారులు ప్రమాదాల్లో మరణిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఒంటెద్దు పిచ్చిరెడ్డి,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి,రాం సైదుల,షేక్ ఇంతియాజ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను,షేక్ నాగుల్ మీరా,సామాజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున,జింకల భాస్కర్,సారెడ్డి సుబ్బారెడ్డి,కనుకు జోసెఫ్,రాపోలు ఫిలిప్,అభిగయేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ములుగు జిల్లాలో డెప్యూటీ సీఎం పర్యటన...

### - సమ్మక్క సాగర్..దేవాదుల లిఫ్ట్ పరిశీలనలు

### - ప్రాజెక్టుల స్థితిగతులపై ఇంజనీర్లతో సమీక్ష

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ములుగు జిల్లాలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరిలు పర్యటించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3:45 గంటలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లాలో పర్యటిస్తారు. ములుగు జిల్లాలోని కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం హెలిప్యాడ్‌కు చేరుకొని అక్కడి నుంచి సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన పంపింగ్ స్టేషన్ ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రులు సమీక్షను నిర్వహిస్తారు. డెప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు సైతం భారీ బందోబస్తుకు ఏర్పాట్లు చేశారు.

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు



**హైదరాబాద్,ఆగస్టు9(నినాదం):** బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :** ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ 19వ వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ యాదవ్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి ఆమె రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

### -ఆర్టీసీలో నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 9(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు టీజీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో ఐటీఐ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

## కోర్ట్ ఆఫ్ ఆస్తుల కింద ప్రభుత్వానికి లక్షల కోట్లు

### -మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు

**హైదరాబాద్,ఆగస్టు9(నినాదం):** కోర్ట్ ఆఫ్ వార్డ్స్ ఆస్తుల కింద రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు తెలిపారు. గత ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య ఇతరులకు చెప్పానని.. వారు పట్టించుకోలేదని చెప్పుకొచ్చారు. ఢిల్లీ వేదికగా శనివారం మీడియాతో గోనె ప్రకాష్ రావు మాట్లాడారు. ప్రస్తుత రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కూడా చెప్పానని.. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరానని.. వారిని కలిసి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఏఐసీసీ పెద్దలకు కలిసి తన వద్ద ఉన్న వివరాలు అందిస్తానని స్పష్టం చేశారు గోనె ప్రకాష్ రావు. తెలంగాణలో 6 రాజ కుటుంబాల ఆస్తులు, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నాయని గుర్తుచేశారు. బ్రిటిష్ చట్టం కాబట్టి దీనిపై ఎవరు ఏమి చేయలేకపోతున్నారని అన్నారు. ల్యాండ్ క్రూజర్ కార్లు, ఇన్నోవా కార్లపై మాత్రమే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టి ఉందని వెల్లడించారు. రేపు ప్రతి మంత్రి హెలికాప్టర్‌లో తిరగాలని ప్లాన్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని తాను చూస్తున్నానని తెలిపారు గోనె ప్రకాష్ రావు. రెండు రోజుల్లో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలుస్తానని.. ఆ ఆస్తులను కాపాడాలని కోరుతానని గోనె ప్రకాష్ రావు చెప్పారు. గతంలో ఈ విషయంపై జానారెడ్డి అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తయిన తర్వాత కేంద్రంలో కూడా కోర్ట్ ఆఫ్ వార్డ్స్ ఆస్తుల అంశాన్ని బీజేపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పుకొచ్చారు. ఆదాయాన్ని సమకూర్చుకుంటే రెండు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేసుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**చింతపల్లి, ఆగష్టు 9(నినాదం) :** అన్నా చెల్లెళ్ల అనుబంధం, ఆప్యాయత, రక్షణ కు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను మండ లంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా గ్రామాల్లో ఆడపడుచు ల రాకతో సందడి వాతావరణం నెలకొంది. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ లు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీస్సులు పొందారు.

# యాంటీ ర్యాగింగ్ వీక్ పెట్టాల్సిందే

### మెడికల్ కళాశాలలకు ఎన్ఎంసీ ఆదేశాలు



**హైదరాబాద్,ఆగస్టు9(నినాదం):** దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఆగస్టు 12 నుంచి ఆగస్టు 18 వరకు యాంటీ ర్యాగింగ్ వీక్‌ను పాటించాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తన పరిధిలోని అన్ని మెడికల్ కాలేజీలను కోరుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆగస్టు 12వ తేదీని యాంటీ ర్యాగింగ్ డేగా అన్ని మెడికల్ కాలేజీల్లో సెలబ్రేట్ చేసుకోవాలని పేర్కొంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. యూజీసీ నిర్దేశించిన యాంటీ-ర్యాగింగ్ ఫ్రేమ్‌వర్క్ అమలులో భాగంగా దీనిని పాటించాలని తన నోటీసులో పేర్కొంది. ఈ నిబంధనలు తప్పనిసరని స్పష్టం చేసింది. అన్ని ఉన్నత విద్యా సంస్థలు ఈ నిబంధనలలో పేర్కొన్న పర్యవేక్షణ విధానాలుతో సహా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కూడా పేర్కొంది. యాంటీ-ర్యాగింగ్ వీక్ సందర్భంగా మెడికల్ కాలేజీల్లో పలు కార్యకలాపాలను నిర్వహించాలని యూజీసీ వివరించింది. ఈ సందర్భంగా యాంటీ-ర్యాగింగ్ వీక్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, నినాదాలు రాయడం, వ్యాస రచన, పోస్టర్ తయారీ, ఫోటోగ్రఫీ పోటీలు, వీధి నాటకాలు, యాంటీ-ర్యాగింగ్ ఇతివృత్తా లపై డిబేట్స్ వంటి కార్యకలాపాలతో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని సూచించింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేసి, వారిని భాగస్వాములను చేయాలని తెలిపింది. డిజిటల్ పోస్టర్లు, షార్ట్ వీడి యోలు, యాంటీ-ర్యాగింగ్ సందేశాలను హైలెట్ చేసే రీల్స్‌పై దృష్టి సారించేలా నేషనల్ కాంటెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో విద్యార్థుల భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించడానికి కాలేజీలు, యూనివర్సిటీలు కృషి చేయాలని యూజీసీ ఆదేశించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు యాంటీ-ర్యాగింగ్ పోర్టల్ అందుబాటులో ఉన్నాయి. విద్యా సంస్థలు డిజిటల్ ప్రచారం కూడా చేయవచ్చు. ర్యాగింగ్ వ్యతిరేక సందేశాలను ప్రోత్సహించే సంస్థల నుంచి వీడియో సందేశాలను వినియోగించవచ్చని వివరించింది. వర్క్ షాప్‌లు, సెమినార్లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సెల్ఫీ కార్న ర్‌ల వంటి సృజనాత్మక మార్గాలు వంటి అవగాహన కార్యకలాపాలను క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని సూచించింది. ఆఫ్‌లైన్ కార్యకలాపాలతో పాటు విద్యా ర్థులు, అధ్యాపకుల కోసం విద్యా సంస్థలు యాంటీ-ర్యాగింగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న షార్ట్ మువీలు, అవగాహన వీడియోలను ప్రదర్శించాలని సంస్థలకు సూచించింది.